ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 5 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 16 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

మరో 2 వారాలు జైల్లోనే

2లో..

## ఎలక్టోరల్ బాండ్ల రద్దుపై మోదీ స్పందన

### ప్రతి ఒక్కరూ చింతిస్తారు!



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): ఎలక్టోరల్ బాండ్ల వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాజాగా స్పందించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంపై ప్రతి ఒక్కరూ చింతిస్తున్నారని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం ద్వారా రాజకీయ పార్టీల నగదు లావాదేవీలకు స్పష్టమైన మార్గం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తామ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. అయితే నల్లధనాన్ని నిర్మూలించాలనే లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇదే సరైన మార్గం అని తాను ఎప్పుడూ చెప్పలేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు నగదు ఖర్చు చేస్తాయన్నారు. అంతేగాక ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీకే భాజపాకే ఎక్కువ ప్రయోజనం చేకూరిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మోదీ ఘాటుగా ..మిగతా 2లో

## మణిపూర్‌పై అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంఫాల్‌లో అమిత్ షా ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపూర్ ఎన్నిటికీ భారత్‌లో అంతర్భాగమేనని తెలిపారు. చొరబాటు ద్వారా మణిపూర్ జనాభాను మార్చే ప్రయత్నాలు జరిగాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌ను విచ్ఛిన్నం చేసే శక్తులు.. ఐక్యం చేసే శక్తుల మధ్య లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని అమిత్ షా ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మణిపూర్‌ను దేశం నుంచి వేరే చేసే ప్రయత్నాలను ఎప్పటికీ ఒప్పుకోబోమని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రస్తుతం మణిపూర్‌ను ఏకం చేయడానికే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో మార్పు వస్తేనే.. దేశ భవితవ్యం బాగుంటుందని ప్రధాని మోడీ అంటుంటారని అమిత్ షా ..మిగతా 2లో



## నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్

### మాజీ మంత్రి హరీష్ రావు

బిఆర్ఎస్ పాలనలో ఆనాడు కరువు వచ్చినా...

కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నీళ్లు తెచ్చాం


వద్దురో నాయనో కాంగ్రెస్ సర్కార్ అంటున్న ప్రజలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం)నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నడిగడ్డ జల దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిలాష రావు హాజరయ్యారు.

**ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.....**

తెలంగాణలో మార్పంటూ కాంగ్రెస్ పార్టీ కరువు తెచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సంక్షేమ కిట్లు బంద్ పెట్టి.. తిట్లు ఫుల్ గా పెంచారని ఎద్దేవా చేశారు. అంకుశంతో పొడిచి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు గద్వాలలో జలదీక్ష చేపట్టినట్లు చెప్పారు.ప్రభుత్వం వెంట పడుతాం.. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేయిస్తామన్నారు. తొలిముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కృషి వల్ల గద్వాలలో 1.47లక్షల ఎకరాలకు సాగునీరు అందించినట్లు పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా, పింఛన్లు, రుణమాఫీ వంటి పథకాలను బంద్ చేసిన కాంగ్రెస్ పార్టీని మహిళలు చీపురుతో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీజేపీ లేదని, బీజేపీ మాజీ అధ్యక్షులు ప్రస్తుత అధ్యక్షులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ ఉనికి కోసం పోటాపోటి దీక్షలు చేస్తున్నారని అరోపించారు.నల్ల చట్టాలతో 700మంది రైతులను పొట్టన పెట్టుకున్న బీజేపీ పార్టీ రైతు దీక్ష చేయడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే బీజేపీ నాయకులకు రుణ మాఫీ చేయండి, పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. చేతకాని సీఎం రేవంత్ పాలనతో మళ్ళీ రాష్ట్రం 20 ఏళ్ళు వెనుకబడిపోతుందని ..మిగతా 2లో

# బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు



## బిడ్డకు బెయిల్ కోసం కేసీఆర్ సుపారీ తీసుకున్నారు

### నారాయణపేట జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

- 5 స్థానాల్లో కాంగ్రెస్‌ను అడ్డుకుని బీజేపీని గెలిపించేందుకు కుతంత్రాలు
- బీజేపీకి ఓట్లేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు చెప్తున్నారు
- ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు
- అన్ని పార్లమెంట్ స్థానాల్లోనూ హస్తం అభ్యర్థులను గెలిపించాలి
- 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రి చేస్తా..
- ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని వెల్లడి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): "బీఆర్ఎస్‌ను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రధాని మోదీకి తాకట్టు పెట్టారు. కవితకు బెయిల్ వచ్చేందుకు కోసమని కాంగ్రెస్‌ను ఓడించేలా చీకటి ఒప్పందం చేసుకున్నారు. మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్ లోక్‌సభ సీట్లలో బీజేపీని గెలిపించేందుకు సుపారీ తీసుకున్నారు. బీఆర్ఎస్‌ను బొందపెట్టి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద తాకట్టు పెట్టారు.." అని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "లక్షలాది మంది కార్యకర్తలు, ఇతర పార్టీల నేతలు జైలుకు పోయినా కేసీఆర్‌కు దుఃఖం రాలేదు. నా బిడ్డ లగ్గం ఉన్నా నన్ను వదలకుండా జైల్లో పెట్టించారు. అప్పుడు కూడా ఆయనకు బాధ కలగలేదు. కానీ ఆయన బిడ్డ జైలుకు పోగానే మోదీ దగ్గర తెలంగాణను తాకట్టు పెట్టారు. ఇది తెలంగాణ ఆత్మ గౌరవానికి మంచిదా? బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. పాలమూరులో బీజేపీకి ఓట్లు వేయాలంటూ బీఆర్ఎస్ నాయకులు సొంత పార్టీ కార్యకర్తలకు చెప్తున్నారు. చేవెళ్లలోనూ బీఆర్ఎస్ లీడర్లను బీజేపీకి లొంగిపొమ్మంటున్నారు. భువనగిరి, మల్కాజ్‌గిరి, జహీరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీస్తే.. రేవంత్‌ను దెబ్బతీయొచ్చనే ఆలోచన చేస్తున్నారు. నా మీద కోపముంటే నాతో కొట్లాడండి.. మా కార్యకర్తలతో కొట్లాడండి.. మేం తప్పు చేస్తే ప్రజలకు చెప్పండి. వంద రోజుల్లోనే నన్ను గద్దె దించాలని అంటున్న కేసీఆర్.. పదేళ్లుగా గద్దె మీద ఉన్న మోదీని ఎందుకు గద్దె దించాలని అనట్లేదు? బలహీన వర్గాలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే. రజకబిడ్డ అయిన వీర్లపల్లిని, ముదిరాజ్ బిడ్డ శ్రీహరిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించాం. తెలంగాణలో 10 శాతం ఉన్న ముదిరాజ్‌లను కేసీఆర్ విస్మరించారు. కానీ కాంగ్రెస్ ముదిరాజ్ బిడ్డను ఎమ్మెల్యే చేయడంతోపాటు మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్‌కు అవకాశం కల్పించాం. మెదక్‌లో నీలం మధును, మహబూబ్‌నగర్‌లో వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. కేసీఆర్ నిర్లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించకపోవడం వల్లే లక్షలాది ముదిరాజ్ బిడ్డలకు ఉద్యోగాల్లో అన్యాయం జరిగింది. ఇప్పటికైనా బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలంటే.. మంచి వకీళ్లను పెట్టి మీ వాదన బలంగా వినిపించాలంటే వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిపిస్తే ఆగస్టు 15లోపు ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేసే బాధ్యత ..మిగతా 2లో


## నడిగడ్డ జల దీక్షను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం)నడిగడ్డ జల దీక్షను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నడిగడ్డ జలదీక్ష కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చి విజయవంతం చేసిన రైతులు, ప్రజలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, వివిధ యూనియన్ లు , బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## తెలంగాణకు 10 రోజుల పాటు వర్ష సూచన



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం):తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని వార్త అందించింది. వచ్చే పది రోజుల పాటు ఎండ తీవ్రత తగ్గి.. పలు చోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. తర్వాత ఎండ తీవ్రత పెరిగే సూచనలు ఉన్నట్టు స్పష్టం చేసింది. కాగా, వర్షాల కారణంగా తగ మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కాస్త పడిపోయాయి. వచ్చే పది రోజులపాటు అంటే.. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో తీవ్రమైన ..మిగతా 2లో



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ

## మహబూబ్ నగర్‌లో కమలం వికసించటం ఖాయం

### పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ

ఎంపీ అభ్యర్థి బి కే అరుణ సమక్షంలో బిజేపీలోకి జోర్దార్ గా చేరికలు


షాద్ నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): మహబూబ్ పార్లమెంట్ నియోజకవర్గంలో మోడీ తుఫాన్ మొదలైందని కమల వికాసం తథ్యమని ఎంపీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ దీమా వ్యక్తం చేశారు. సోమవారం పాలమూరు లో ప్రధాని మోడీ వేవ్ కు అరుణమ్మ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ.. కాంగ్రెస్ , బీఆర్ఎస్ లకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారు. తాజాగా ..మిగతా 2లో

## ఈనెల 23 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి చుక్కెదురైంది. లిక్కర్ స్కాం కేసులో కవితకు ఈనెల 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని విధించింది రౌస్ ఎవెన్యూ కోర్టు. దీంతో సీబీఐ అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. మూడు రోజుల కస్టడీ ముగియడంతో సోమవారం ఉదయం కవితను ..మిగతా 2లో

# నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్



ధర్నాలో కూర్చున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్



ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కు నిమ్మరసం అందజేసి దీక్ష విరవింపజేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, నాగర్ కర్నూల్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



దీక్షలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు

మొదటి పేజీ తరువాయి...

ఎద్దేవ చేశారు. ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.

**గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ..**

గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాలేదన్నారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనల్లో రైతులకు సరైన కరెంటు లేక పొలాలకు సరైన నీటి సౌకర్యం లేక పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఎండాకాలం ప్రజలకు తాగడానికి నీళ్లు లేని దుస్థితి మల్లొకసారి రాష్ట్రంలో పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజల కోసం నీళ్ల కోసం ఈ నడిగడ్డ జల దీక్షను చేపట్టడం జరిగిందన్నారు. కర్ణాటక రాష్ట్రం నారాయణపురం డ్యాం నుండి జూరాల రిజర్వాయర్లు కృష్ణా నది కి 5 టీఎంసీల నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. జూరాలకు నీళ్లు విడుదల చేయకపోతే భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు చేయడానికి సిద్దంగా ఉంటామని హెచ్చరించారు.

**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....**

కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టిందన్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సంక్షేమాన్ని అభివృద్ధిని అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని గర్వంగా చెప్పారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. నడిగడ్డ కష్టాలు తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అని,రైతుల కోసం సాగునీరు అందించాలని కర్ణాటక ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి వెంటనే కృష్ణ రిజర్వాయర్ కు నీళ్లు విడుదల చేయాలని జలదీక్ష చేయడం పట్ల ప్రజల పట్ల రైతులు కోసం అహర్నిశలు శ్రమించే నాయకులను లాంటి నాయకుడు నడిగడ్డ ప్రాంతంలో ఉండడం చాలా గర్వించే విషయమని అన్నారు.

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..**

60 ఏళ్ల కాంగ్రెస్ పాలన మరొక్కసారి ప్రజలకు గుర్తు చేసే విధంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పనితీరు పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏనాడు కూడా రైతులు ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు, తాగునీరు, 24 గంటల కరెంటు, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసే విధంగా తెలంగాణలో వ్యవసాయ రంగం అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేశారన్నారు. గద్వాల ఎమ్మెల్యే చేపట్టే ఈ జల దీక్షకు చూసి అయినా రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో వెంటనే మాట్లాడి నడిగడ్డ ప్రాంతానికి నీళ్లు విడుదల చేసే విధంగా కృషి చేయాలి లేకపోతే ఎంత ఉ ద్యమానికైనా సిద్ధమవుతామని నడిగడ్డ నుండి కర్ణాటకలో ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేయడానికి మేము రైతు పక్షాన ప్రజల పక్షాన సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. గద్వాల ఎమ్మెల్యేకు మాజీ మంత్రులు, అలంపూర్ ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థి చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణు గోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

సీబీఐ అధికారులు ప్రత్యేక కోర్టులో సీబీఐ న్యాయమూర్తి కావేరి బవేజా ముందు ప్రవేశ పెట్టారు. ఆ సమయంలో సీబీఐ తన వాదనలు వినిపిస్తూ.. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించాం. ఆమె విచారణకు సహకరించలేదని వెల్లడించింది. ఈ క్రమంలో కవితను విచారించేందుకు మరింత సమయం కావాలని కోరింది. అందుకోసం మరో 14 రోజులు కస్టడీ పొడిగించాలని సీబీఐ కోరగా.. కోర్టు మాత్రం 9 రోజుల కస్టడీకి అనుమతించింది. ఈ నేపథ్యంలో ఈనెల 23వ తేదీ వరకు కవితకు కోర్టు కస్టడీని పొడిగించింది. ఇదే సమయంలో కవితపై ప్రత్యేక కోర్టు జడ్జి కావేరీ బవేజా ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడటంపై సీరియస్ అయ్యారు. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగినా ఎలా మాట్లాడతారు అంటూ ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇంకోసారి ఇలా మాట్లాడవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు. అనంతరం, కవిత బయటకు వస్తూ సీబీఐపై ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కవిత.. "ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ. రెండు నెలల నుంచి అడిగిందే అడుగుతున్నారు. బయట బీజేపీ అడిగిందే.. లోపల సీబీఐ అడుగుతోంది. ఇందులో కొత్తది ఏమీ లేదు" అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉండగా.. మార్చి 15వ తేదీన ఈడీ లిక్కర్ స్కాం కేసులో కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కవితను సీబీఐ అధికారులు మూడు రోజుల పాటు విచారించారు. లిక్కర్ స్కాంలో నిందితులు, అప్రూవర్లుగా మారిన వారు వచ్చిన వాంగ్మూలం, వాట్సాప్ చాట్స్‌పై సీబీఐ కవితను ప్రశ్నించింది. ఈ సందర్భంగా కవిత విచారణను సీబీఐ వీడియో రికార్డు చేసింది. మరోవైపు.. ఆమె భర్త అనిల్, సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్, న్యాయవాది మోహిత్‌రావులు నిన్న(ఆదివారం) కవితతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలు, కోర్టులో అనుసరించాల్సిన వైఖరి తదితర అంశాలు చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్టు చేయగా, ప్రత్యేక కోర్టు మధ్యంతర బెయిల్ నిరాకరించింది. ఇక, రెగ్యులర్ బెయిల్‌పై ఈ నెల 16న విచారణ జరగనుంది.

## బీజేపీకి బీఆర్ఎస్ తాకట్టు

మొదటి పేజీ తరువాయి...

నాది. ఎస్సీ వర్గీకరణపై కేసీఆర్ పదేళ్లుగా సుప్రీంలో కేసు వాదించకపోతే.. ఉద్ధండులైన న్యాయవాదులతో నేను వాదన వినిపించా. ఎస్సీ వర్గీకరకణ కోసం కొట్లాడిన ఓ వ్యక్తి మోదీకి ఓటేయాలని అంటున్నారు. మరి ఆయనను కేసీఆర్ అరెస్టు చేయించిననాడు ఎవరూ పలకరించలేదు. నేను బెయిల్ ఇప్పించా. పోలీసుల నిర్బంధం కొనసాగుతున్నా.. పరేడ్ గ్రౌండ్స్‌లో ధర్మయుద్ధం కార్యక్రమానికి అండగా నిలిచా. సిరిసిల్ల రాజయ్యకు ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా.. అద్లూరి లక్ష్మణ్‌కు విప్‌గా, పాల్వాయి రజనికి టీఎస్‌పీఎస్సీ మెంబర్‌గా, ప్రీతం కుమార్‌కు చైర్మన్‌గా అవకాశం ఇచ్చాం. రానున్న రోజుల్లో కూడా పార్టీ తీసుకునే నిర్ణయాల్లో, నియామకాల్లో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తాం. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది. డీకే అరుణ బీజేపీ ముసుగులో బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌రెడ్డిని పడగొట్టాలని.. బలహీనం చేసి, పాలమూరును ఎండబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మేం కురుమ యాదవులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని గద్వాలలో సరితకు టికెట్ ఇస్తే.. గద్వాల కోటలో కుట్రలు చేశారు. అరుణ నాయకత్వంలో బీజేపీ ఓట్లు బీఆర్ఎస్‌కు వేయించి ఓడగొట్టారు. సరిత గెలిస్తే మంత్రి అయ్యేవారు. అరుణ రాజకీయాలతో ఆ సామాజిక వర్గానికి అన్యాయం జరిగింది. ఆనాడు బీజేపీ వాళ్లు బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు బీఆర్ఎస్ వాళ్లు బీజేపీకి ఓట్లు వేసేలా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.." అని రేవంత్ సూచించారు. ఈ సభలో ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డీకే అరుణ బలహీనవర్గాల వ్యతిరేకి అని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి మండిపడ్డారు. "అరుణమ్మ నువ్వు బంగ్లా రాజకీయాలు చేసే దొరసానివి. పూటకో పార్టీ మార్చే దొరసానివి. మక్తల్‌లో శ్రీహరిని ఓడించి.. సొంత పార్టీ అభ్యర్థి జలంధర్‌రెడ్డిని కాదని తమ్ముడు రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని చూసిన ముదిరాజ్‌ల వ్యతిరేకివి. గద్వాలలో యాదవ సోదరి సరితను ఓడించి అల్లుడిని గెలిపించేందుకు బంగ్లా రాజకీయాలు చేశావు.." అని ఆరోపించారు. డీకే అరుణకు పదవుల మీద ఉన్న ప్రేమ అభివృద్ధి మీద లేదని విమర్శించారు. వంద రోజుల్లో చాలా పనులు చేశాం. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. నారాయణపేట గడ్డపై నుంచి రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు మాట ఇస్తున్నా. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. ఏకకాలంలో, ఏకమొత్తంలో రుణమాఫీ చేసే బాధ్యత నాది. వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. రుణమాఫీ కూడా చేసి తీరుతాం.

## మహబూబ్ నగర్‌లో కమలం వికసించటం ఖాయం

మొదటి పేజీ తరువాయి...




సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలంలోని జిల్లేడులో చౌదరిగూడ, కొందుర్గ్ మండలాలకు చెందిన ముఖ్యనాయకులు దిలీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి మచ్చ సుధాకర్ తో పాటు మరో 100 మంది అనుచరులు, కొందుర్గ్, పర్వతాపూర్, లచ్చంపేట, పెద్ద ఎల్కిచర్ల గ్రామాలాకు చెందిన అయా పార్టీల ముఖ్యనాయకులు బిజేపీలో చేరారు. వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరిన సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి అరుణమ్మ పార్టీ కండువా కప్పి బీజేపీలో చేరారు. షాద్ నగర్‌లో బీజేపీని బలపరిచేందుకు చేరిన మీ అందరు మోదీ కుటుంబ సభ్యులుగా గా పని చేసి అరుణ భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణకు 10 రోజుల పాటు వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి...



ఎండలు, వడగాడ్పులు ఉండవని, సాధారణ ఉష్ణోగ్రతలు మాత్రమే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 25 వరకు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉ న్నట్టు వాతావరణశాఖ అంచనా వేసింది. రాజస్థాన్ మీదుగా నైరుతి రుతుపవనాలు తుఫానుగా మారి కోస్తా కర్ణాటక వరకు వ్యాపించాయని తెలిపింది. మరో ఐదురోజులపాటు హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నది. మరోవైపు గురు, శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక, అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### మరో 2 వారాలు జైల్లోనే

ఢిల్లీ, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన అరెస్టును సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌లో ఆయనకు ఊరట లభించలేదు. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపంకర్ దత్త ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌పై ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 24 వరకు సమాధానం ఇవ్వాలని ఈడీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈడీ సమాధానంపై ఏప్రిల్ 27 వరకు రిజాయిన్డెర్ దాఖలు చేయాలని కేజ్రీవాల్‌కు తరఫు న్యాయవాదిని ఆదేశించింది. తదుపరి విచారణ ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. ఈడీ అరెస్ట్ చట్ట విరుద్ధం అని ఎన్నికల్లో ప్రచారం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సుప్రీంకోర్టును కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోరారు. ఈ కేసులో ఏం జరిగిందో తమకు తెలుసని సుప్రీంకోర్టు పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో ఈడీ అరెస్ట్ చట్ట బద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగిందని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏప్రిల్ 10న సుప్రీంకోర్టును కేజ్రీవాల్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. లిక్కర్ పాలసీ స్కాం కేసులో ఈడీ సమన్లను సీఎం కేజ్రీవాల్ పదేపదే నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ మార్చి 21వ తేదీన ఆయన్ని అరెస్ట్ చేసింది. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. 15వ తేదీ వరకు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. నేటితో ఆయన జ్యుడీషియల్ కస్టడీ ముగియనుంది. అదే సమయంలో లిక్కర్ కేసులో మరో నిందితుడు, ఆప్ మాజీ మంత్రి మనీష్ సిసోడియా బెయిల్ విచారణ కూడా నేడు జరగనుంది. రౌస్ అవెన్యూ కోర్టులో మనీష్ సిసోడియా దాఖలు చేసిన రెండో పిటిషన్ ఇది.

## మణిపూర్‌పై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి...

గుర్తుచేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పడానికి ప్రధాని మోడీ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల్లో బీజేపీని, మిత్రపక్షాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ప్రపంచానికి చక్కని సందేశం వెళ్తుందని పేర్కొన్నారు. గత కాంగ్రెస్ హయాంలో మణిపూర్ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఖర్చు చేసిన దానికంటే ఎక్కువగా నాలుగింతలు ఎక్కువగా బీజేపీ మణిపూర్ కోసం ఖర్చు చేసినట్లు అమిత్ షా వివరించారు. షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) హోదా కోసం మైతేయి డిమాండ్‌కు వ్యతిరేకంగా కొండ జిల్లాల్లో గిరిజన సంఘీభావ యాత్ర జరిగింది. గతేడాది మే 3న జరిగిన ఈ సంఘటన తీవ్ర హింసాత్మకంగా మారింది. ఘర్షణలు చెలరేగి 219 మంది మృతి చెందారు. మహిళలను వివస్త్రలు చేసి నగ్నంగా ఊరేగించిన వీడియోలు దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపాయి. మహిళలపై అత్యాచారం, దాడులతో మణిపుర్ అట్టుడికిపోయింది. ఇక గత వారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాంకు చెందిన ఒక వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ రాష్ట్రంలో పరిస్థితి మెరుగుపడిందని చెప్పారు. వివాదాన్ని పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. దేశమంతా వారి వైపే ఉందని మణిపూర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. మణిపూర్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 19, 26 తేదీల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. సెకండ్ విడత ఏప్రిల్ 26, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదలకానున్నాయి.

## ఎలక్టోరల్ బాండ్ల రద్దుపై మోదీ స్పందన

మొదటి పేజీ తరువాయి...

స్పందించారు. బాండ్ల అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ పార్టీలకు వ్యక్తులు లేదా సంస్థలు గుప్త విరాళాలిచ్చే ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను సుప్రీంకోర్టు గత ఫిబ్రవరిలో రద్దు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల బాండ్లు ఎవరు కొనుగోలు చేశారు, రాజకీయ పార్టీలకు వాటి ద్వారా ఎన్ని విరాళాలు వచ్చాయన్న వివరాలు ఎన్నికల కమిషన్(ఈసీ)కి అందించాలని ఎస్‌బీఐని సుప్రీం ఆదేశించింది. దీంతో ఎస్‌బీఐ బాండ్ల వివరాలను ఎన్నికల సంఘానికి అందించడంతో ఆ వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచి బహిర్గతం చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికల బాండ్ల ద్వారా అత్యధిక విరాళాలు పొందిన పార్టీగా నిలిచింది.



## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన నలుగురు పోలీస్ అధికారులు బెయిల్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు.నలుగురు నిందితులపై పోలీసులు సెక్షన్ 70 ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయగా.. 10 ఏళ్ల కంటే ఎక్కువ శిక్షపడే సెక్షన్ కావడంతో సెషన్ కోర్టుకు వెళ్లాలన్న నాంపల్లి కోర్టు సూచించింది. దీంతో నాంపల్లి ఏసీఎంఎం కోర్టులో వేసిన బెయిల్ పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. మంగళవారం నాంపల్లి సెషన్ కోర్టులో కొత్తగా బెయిల్ పిటిషన్ దాఖలు చేయనున్నారు నిందితులు. కాగాగత ఎన్నికల సందర్భంగా పోలీసు వాహనాల్లో నగదును అక్రమంగా తరలించిన విషయం ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు సందర్భంగా వెలుగుచూడటంతో హైదరాబాద్ పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. దీనికి సంబంధించి మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ కేసు దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా కొందరు ప్రజాప్రతినిధులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు నేతృత్వంలో సాగిన ఈ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటికే సిట్ అధికారులు పలు కీలక ఆధారాలు సేకరించారు. 2018 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2020లో జరిగిన దుబ్బాక, 2021 అక్టోబర్‌లో జరిగిన హుజూరాబాద్, 2022 అక్టోబర్ రెండో వారంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలతో పాటు గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో ఈ నగదు అక్రమ రవాణా ఎక్కువగా జరిగినట్లు తేల్చారు. ఇక ట్యాపింగ్ కేసు దర్యాప్తు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే.. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. రాజకీయ నాయకులకు నోటీసులు ఇచ్చే అంశం పైనా త్వరలో వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.



## నేపాల్‌ని "హిందూ దేశం"గా ప్రకటించాలని ప్రజా ఉద్యమం..

ఖట్మాండు, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): హిమాలయ దేశం నేపాల్‌లో ప్రజా ఉద్యమం ఎగిసిపడుతోంది. రాజ్యాంగబద్ధమైన రాచరికంతో పాటు హిందూ దేశంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాజధాని ఖాట్మాండులో వేలాదిగా ప్రజలు మార్చ్ నిర్వహించారు. ఈ ఆందోళనల్ని పోలీసులు అర్డుకున్నారు. ఆందోళనకారుల్ని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లను ప్రయోగించారు. దశాబ్ధకాలంగా 16,000 మందికి పైగా ప్రజలు మరణించిన తర్వాత అంతర్యుద్ధానికి ముగింపు పిలికి శాంతి ఒప్పందంలో భాగంగా ఆ దేశంలో పార్లమెంట్ రాచరికాన్ని రద్దు చేశారు. 2008లో హిందూ మెజారిటీగా ఉన్న దేశం సమాఖ్య వ్యవస్థతో లౌకిక రాజ్యంగా అవతరించింది. అయితే, దేశంలో రాచరికాన్ని పునరుద్ధరించాలని, హిందూ దేశంగా మార్చాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. సమాఖ్య వ్యవస్థను రద్దు చేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. నేపాల్ పార్లమెంట్‌లో ఐదో అతిపెద్ద పార్టీగా ఉన్న రాష్ట్రీ ప్రజాతంత్ర పార్టీ ఈ డిమాండ్లను చేస్తోంది. "మన దేశం, మన రాజు మాకు ప్రాణం కన్నా ప్రియమైనవారు" అంటూ నిరసనకారులు రాజధానిలో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. నిరసనకారులు నిషేధిత ప్రాంతంలోకి చొరబడిన తర్వాత వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ఉఫయోగించినట్లు పోలీస్ అధికార ప్రతినిధి నవరాజ్ తెలిపారు. నేపాల్‌లో రాజకీయ అస్థిరత, అవినీతి, ఆర్థికాభివృద్ధి నెమ్మది కావడంతో ఆ దేశంలోని ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీంతో రాజరికం కావాలని, హిందూ రాజ్యపునరుద్ధరణ జరగాలని మద్దతు పెరుగుతోంది. అధికారంలో ఉన్న వారు అవినీతి, అన్యాయంతో తమ దేశాన్ని నాశనం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మన గుర్తింపు, సంస్కృతిని కాపాడటానికి రాజరికాన్ని పునరుద్ధరించడం కంటే వేరే మార్గం లేదని నిరసనకారులు చెబుతున్నారు. 2001లో నేపాల్ యువరాజు దీపేంద్ర అతని తండ్రి రాజైన బీరేంద్రతో పాటు 10 మందిని ఊచకోత కోశాడు. ఆ తర్వాత అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ తరువాత పరిణామాల్లతో రాజుగా జ్ఞానేంద్ర షా ప్రకటించబడ్డాడు. 76 ఏళ్ల ఈయన నేపాల్‌కి చివరి రాజు. అయితే, ఇతను నేపాల్ రాజకీయాలపై పెద్దగా వ్యాఖ్యానాలు చేయకుండా దూరంగా ఉన్నారు. రాచరికం పునరుద్ధరణకు పిలుపునిచ్చారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల కవాతు




సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు



ర్యాలీలో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

బుద్వేల్, ఏప్రిల్15(ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో సులేమాన్ నగర్, అత్తాపూర్ డివిజన్ లలో గల సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సోమవారం రాత్రి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. రౌడీ షీటర్లు, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఎవరైనా బలవంతంగా ఇబ్బందులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్ , ఏసీపీ టి శ్రీనివాస్, రాజేంద్రనగర్ , అత్తాపూర్, మైలార్ దేవ్ పల్లి ఇన్స్ పెక్టర్లు బి నాగేంద్రబాబు, వెంకట్రామిరెడ్డి , పి మధు లతో పాటు పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న పోలీసులు



ఉప్పర్ పల్లిలో కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

# కొండతోనే చేవెళ్ల అభివృద్ధి

### బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

### రంజిత్ రెడ్డి వ్యాపారం కోసం చేవెళ్లకు వచ్చారు

### గత ఐదేళ్లలో ఎంపీగా రంజిత్ రెడ్డి చేసింది శూన్యం

### ప్రజలు విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని కోరుకుంటున్నారు



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లిలో బొక్క బాల్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రచార నిర్వహించారు. 15, 16వ తేదీ లలో ఇంటింటికి బిజెపి, గడపగడపకు బిజెపి నిర్వహించారు. రాజేందర్ నగర్ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి పోలింగ్ బూత్ నంబర్ 179, 178 పోలింగ్ బూత్ లలో ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ...మన పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటికి బీజేపీ, గడప గడపకు బీజేపీ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పథకాలు పొందిన లాభాల ను గుర్తించి మిస్డ్ కాల్ ఇప్పించాలి. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అయోధ్య శ్రీరామ భవ్యమందిరంలో తొలి శ్రీరామనవమి సర్వజనులకు పర్వదిన సంబరం అని ప్రతి హిందువుల కలను నెరవేర్చిన నరేంద్ర మోడీ కి కృతజ్ఞతగా ప్రతి గుడి దగ్గర క్రింద జత పరిచిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోనే శ్రీకాంత్ రెడ్డి ,తుంగ ఇంద్రారెడ్డి, పుస్తకాల నర్సింగ్ రావు, పవన్ ,కర్ణాకర్, మోహన్ రెడ్డి, అరవింద్ ,ముఖేష్, పెంటా రెడ్డి ,రాజ్పాల్ రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పర్ పల్లి లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఎం పనితారెడ్డి

# దేశ ప్రజలు మరోసారి మోడీ నాయకత్వాన్ని కోరుతున్నారు

### బిజెపి రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎం వనిత రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం) దేశ ప్రజలు గతా పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన ప్రగతి, సంక్షేమ పథకాలను చూసి మరోసారి ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాలని బిజెపి నాయకురాలు నాగమణి తో కలిసి ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వనిత రెడ్డి మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలు ఎక్కడికి వెళ్లినా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నిజాయితీపరుడు సౌమ్యుడు ప్రజలకు అందుబాటులో ఉండే కొండ విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వమే అభివృద్ధికి దోదం పడుతుందని ప్రజలు ఉత్సాహం చూపుతున్నారన్నారు. భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



ఎన్ ఎస్ యూ ఐ నాయకులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి

# డాక్టర్ రంజిత్ రెడ్డిని గెలిపించండి

### ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

బుద్వేల్, ఏప్రిల్15(ప్రభాత ఉదయం) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు . సోమవారం సాయంత్రం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లోని సామ భూపాల్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 30 వేల ఉద్యోగాలను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఈ సంవత్సరం చివరి నాటికి 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామన్నారు . ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలంటే చేవెళ్లలో కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని , స్వాతంత్రాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటర్ల కాళ్లు మొక్కైనా కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేయాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులకు సూచించారు. బీజేపీ మతం అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుందని ఆరోపించారు. గుడి కట్టడానికి తాము వ్యతిరేకం కాదని, అదే సమయంలో ప్రజల అవసరాలను తీర్చడానికి కూడా ప్రభుత్వాలు పని చేయాలని తెలిపారు. దేశ ప్రజలకు మతం , కులం కాదు భవిష్యత్తు ముఖ్యమని తెలిపారు . బీజేపీ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో వెల్లడించాలన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి లక్ష యాభై వేల మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అన్నారు . కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి , తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి నరేందర్, పఎ. .సదాలక్ష్మి , శేఖర్ యాదవ్ , సంజయ్ యాదవ్, కోరని బాల్ రాజ్, మహమ్మద్ కాలేద్, ఎన్. ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో 535 పోలింగ్ కేంద్రాలు



రాజేంద్ర నగర్,ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో 535 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు.ఇప్పటి వరకు సుమారు 6.01 లక్షల మంది ఓటర్లకు ఓటు హక్కు ఉందని పేర్కొన్నారు.లోక్ సభ ఎన్నికల్లో పాల్గొనే వారి కోసం నూతన ఓటర్ నమోదు ప్రక్రియ నేటితో ముగుస్తుండగా,మరికొంత మంది ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ శశాంక తెలిపారు.



టిప్పర్ కింద పడి మరణించిన వృద్ధురాలు

# టిప్పర్ ఢీకొని వృద్ధురాలు మృతి



వృద్ధురాలు మృతదేహం


బుద్వేల్, ఏప్రిల్15(ప్రభాత ఉదయం): రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందారు. ఈ సంఘటన సోమవారం ఉదయం మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి కాలనీ లో జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి . జానకి బాయ్( 78) అనే వృద్ధురాలు కు కుమారులు, కూతుళ్లు లేరు. వారు మరణించారు . కోడలు మైలార్ దేవ్ పల్లి బృందావన్ కాలనీలో నివాసం ఉంటుంది. జానకి బాయ్ ఉస్మాన్ గంజ్ లో, అక్కడే ఉన్న ఓ ఇంట్లో పని చేస్తూ అక్కడే ఉంటుంది. అప్పుడప్పుడు బృందావన్ కాలనీలోని కోడలు ఇంటికి వచ్చి తిరిగి వెళుతుంది. శనివారం సాయంత్రం ఆమె బృందావన్ కాలనీకి వచ్చి సోమవారం ఉదయం తిరిగి ఉస్మాన్ గంజ్ కు వెళ్ళడానికి మైలార్ దేవ్ పల్లి బస్ స్టాప్ కు నడుచుకుంటూ వెళ్తుంది. ప్రగతి కాలనీ వద్ద వేగంగా వచ్చిన టీఎస్ 10 యుఏ 1237 నెంబర్ టిప్పర్ డివైడర్ ను ఢీ కొట్టింది . ఈ ప్రమాదంలో జానకి బాయి అక్కడికక్కడే మృతి చెందారు . విషయం తెలుసుకున్న జానకి బాయి మనుమడు సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు . ఎస్సై కృష్ణయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు . ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ రాములు ను ఆరెస్టు చేశారు. స్టీరింగ్ రాడ్ విరిగిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ రాములు చెబుతున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.



రాజేంద్రనగర్ లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్ తదితరులు

# చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలి: వై శ్రీధర్

బుద్వేల్, ఏప్రిల్15(ప్రభాత ఉదయం) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. ఇదే విషయాన్ని చెబుతూ రాజేంద్రనగర్ లోని 172వ బూత్ పరిధిలోకి వచ్చే ఓటర్లను కలిసి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని, చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కూడా ఖాయం అన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గుంజ బాబురావు , నాయకులు పులిమామిడి రవీందర్, జ్ఞానేశ్వర్ , పవన్, ఎస్ పెంటయ్య , ఎ. రఘుమారెడ్డి , వి దయాకర్, ఎం జంగయ్య, డి కవిత పాల్గొన్నారు.



శివరాంపల్లి లో ఇంటింటికి ప్రచారం నిర్వహి స్తూన్న రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి

# కేంద్రంలో మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ ప్రధాని: గడీల పద్మావతి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం) కేంద్రంలో మూడోసారి ముచ్చటగా భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి అన్నారు. సోమవారం రాజేంద్ర నగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి శివాజీ నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు కు వేసి గెలిపించి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధాని చేయాలని ఇంటింటా కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి సహా ఇంచార్జీ రమాకాంత్, బూత్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, జి నరేందర్, నరసింహా, మల్లమ్మ ,పాల్గొన్నారు.



# బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలి

### టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి.
### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి...
### రాబోయే ఎన్నికల్లో లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి అడుగు ముందుకు సాగాలి..



కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నరేన్ గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశానికి శేరిలింగంపల్లి పరిశీలకులు,తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని, బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత 5 ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, అభివృదే ఎజెండాగా ముందుకు సాగుతున్న డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ప్రజా పాలనే కాంగ్రెస్ పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ జలాలను తోడుస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ వాటర్ ప్లాంట్‌లపై అధికారుల కొరడా

### నిబంధనలను అతిక్రమించి వాటర్ ప్లాంట్‌ను కొనసాగిస్తే చర్యలు తప్పవన్న అధికారులు
### హర్షం వ్యక్తం చేసిన బస్తీ వాసులు...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో గత కొన్నేళ్లుగా భూగర్భ జలాలను తోడేస్తూ లక్షల లీటర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ చలామణి అవుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ లపై సోమవారం సంబంధిత విభాగం అధికారులు కొరడా ఝులిపించారు. పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులతో కలిసి గత ఆదివారం పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన దీక్ష, అదే విధంగా వారం రోజుల తర్వాత తిరిగి సోమవారం ఏర్పాటు చేసిన బస్తి వాసుల సమావేశంతో అధికారులు స్పందించారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే పాపిరెడ్డి నగర్ బస్తి లో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేశారు. అధికారుల నిబంధనలను అతిక్రమించి ప్లాంట్లను కొనసాగిస్తే చర్యలు తప్పవని అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను హెచ్చరించారు. అక్రమ ప్లాంట్లను సీజ్ చేయించడంలో తనకు సహకరించిన బస్తి వాసులందరికీ, అధికార సిబ్బందికి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తరఫున అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్, బస్తీ వాసులు చర్ల రామకృష్ణారెడ్డి, శోభా రెడ్డి, కె.వి రాజు, అనంత రాములు, చంద్రయ్య, రాజు, ఐలయ్య, కొండూరు యాదగిరి, కిరణ్, తిరుపతి రెడ్డి, కనక రెడ్డి, కేశవరెడ్డి, లక్ష్మి నారాయణ, సాయి రెడ్డి, అరుణ, లక్ష్మక్క, పద్మ, కె .పద్మ, కరుణ, లత, ప్రతాప్ రెడ్డి, శివ, శంకర్ రెడ్డి, సాయి, రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కనకారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెండికొండ సిద్దేశ్వర దేవాలయానికి అన్నదానం కోసం లక్ష రూపాయల విరాళం అందజేసిన దాతలు

శంషాబాద్, ఏప్రిల్ 15, (ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోగల అతి పురాణ దేవాలయం శ్రీ వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు దాతలు లక్ష రూపాయల నగదు తో పాటు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఘన్సిమియా గూడ ఎంపిటిసి పూసలపాటి యాదయ్య గౌడ్, కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ ,శంకర్ మానస గౌడ్,వెంకటేశం, కుక్కల కృష్ణ, మామిడిపాకుల యాదయ్య,తోట్ల భాస్కర్, శ్యాం కుమార్ అప్ప, నవిమోహన్ రెడ్డి, రాంపురం రమేష్ సాగర్, ప్రవీణ్ చారి,ఎథింద్ర నాథ్ యాదవ్,యాది రెడ్డి, వీరందరి సమక్షంలో దేవాలయ వెండికొండ సిద్దేశ్వర దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మడపతి నరేందర్ సమక్షంలో రామ శర్మ కు లక్ష రూపాయల నగదు, మూడు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. ప్రతి సోమవారం ఈ నిధులతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఈఓ రామ శర్మ కు దాతలు సూచించారు.



## శంషాబాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన హోలీ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఢిల్లీ పార్లమెంటు సభ్యుడు మనోజ్ తివారి

శంషాబాద్, ఏప్రిల్ 15. (ప్రభాత ఉదయం) శంషాబాద్ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన హోలీ మహోత్సవ వేడుకలకు ఢిల్లీ నార్త్ ఈస్ట్ పార్లమెంటు సభ్యుడు ప్రముఖ సినీ నటుడు మనోజ్ తివారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉత్తర భారతీయులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనోజ్ తివారి భక్తులతో కలిసి వేదికపై భజనలు చేశారు. రామనామ గీతాన్ని ఆలపించి అందరిని ఉర్రూగించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆయనకు ఉన్నదని అన్నారు. దేశం మొత్తం మోడీ నామస్మరణ చేస్తున్నదని ఆయన చేసిన ఘనకార్యాలు భారతదేశంలో ఇప్పటివరకు ఎవరు చేయలేదని స్పష్టం చేశారు. దేశానికి రక్షణగా ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి కార్యక్రమాలను అదేవిధంగా సంక్షేమ కార్యక్రమాలను నడిపిస్తున్న మోడీని ప్రతి ఒక్కరు బలపరిచి మరోసారి ప్రధానమంత్రి పీఠం ఎక్కించాలని కోరారు. గత ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయిన తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడం కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. హోలీ మహోత్సవ ఆర్గనైజర్ సుదర్శన్ పవర్ తివారి, సుధాకర్ శర్మ, గుమ్మడి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గద్వాల పట్టణ కేంద్రంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## ఎండలు మండుతున్న తరుణంలో చలివేంద్రాలు ఎంతో దోహదం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### చలి వేంద్రాన్ని ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం) ప్రస్తుత వేసవి లో ఎండలు మండుతున్న తరుణంలో చలివేంద్రాలు ప్రయాణికులకు ఎంతో దోహదపడతాయని గద్వాల శాసనసభ్యులు మండల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో రెడ్డి సేవా సమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీపీ విజయ్, కౌన్సిలర్లు నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాధ,శ్రీదేవి రాజేశ్వరీ, గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ జి వేణు గోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, అజయ్, కురుమన్న, భగీరథ వంశీ, తదితరులు పాల్గొన్నారు.



## నరసింహారెడ్డి చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు

### ఘనంగా గద్వాల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుక

శంషాబాద్, ఏప్రిల్ 15( ప్రభాత ఉదయం): ప్రముఖ వ్యాపారవేత్త కె. నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను మిత్రులు అభిమానుల మధ్యన సోమవారం ఘనంగా నిర్వహించారు. గద్వాల్ ప్రాంతానికి చెందిన వ్యాపారవేత్త నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు శాలువా పూలమాలతో సన్మానించి కేకు కట్ చేయించారు. మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బండారు అశోక్ యాదవ్. ప్రముఖ వ్యాపారవేత్త వీరగంధం యుగంధర్ (బాబాయ్). ప్రభాత ఉదయం దినపత్రిక ఎడిటర్ కోట్ల చంద్రకాంత్, సీనియర్ జర్నలిస్టు బొడ్డు మనోహర్,నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి యు ఎస్ కుమార్,శంకర్ యాదవ్,రతన్ రెడ్డి, సురేందర్ రెడ్డి. మహేందర్ బాయ్, చిన్న, డి ఆర్ శ్రీధర్, తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న ఎస్సై క్రాంతి కుమార్


## డాక్టర్ అంబేద్కర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత జ్ఞాన సమాజాన్ని నిర్మించాలి

### ఎస్సై క్రాంతి కిరణ్

నెల్లికుదురు ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం): నేటి యువత విజ్ఞానాన్ని పెంపొందించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర స్ఫూర్తిగా తీసుకొవాలని నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీనియర్ జర్నలిస్ట్, అంబేద్కర్ వాది బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో బత్తిని సాయి రవళి అన్వేష్ సహకారంతో 'డాక్టర్ అంబేద్కర్ ఎవరు? ఆయన చేశారు?' అనే పుస్తకాన్ని ఎస్సై చేతుల మీదుగా యువకులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యేషించి ఎస్ఐ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని రచించడంలో ఎన్నో అవమానాలను వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ జీవితమే ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోనే విజయాలను సాధించవచ్చని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానవంతులుగా తయారు కావాలని కోరారు. ప్రతి ఏటా కొంతమందికి విజ్ఞానాన్ని పెంచేందుకు జర్నలిస్టు బొడ్డు అశోక్ మహనీయుల పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగెల్లి శేఖర్, జర్నలిస్ట్ లు హెచ్.మహేందర్, జీలుకర శ్రీధర్, చీకటి జగదీష్ గౌడ్, అంబేద్కర్ వాదులు దాసరి ప్రకాష్, మంద అశోక్ తూళ్ళ వెంకన్న, తూళ్ళ వివేక్, మంద రమేష్, బొడ్డు రమేష్, బొటమంచి యాకయ్య, సోమన్న, ఇమ్రాన్ ఖాన్, ముల్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సొమ్మొకడిది... సోకు ఒకరిది

### సొమ్ము జిహెచ్ఎంసిది... సోకు కాంట్రాక్టర్‌ది
### తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్, ఏప్రిల్ 15(ప్రభాత ఉదయం) సొమ్మొకరిది సోకొకరిది అన్న చెందాక తయారైంది జిహెచ్ఎంసి రోడ్ల నిర్వహణ అని మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి ఆరోపించారు. జిహెచ్ఎంసి కాన్ఫరెన్స్ యు రోడ్డు మైండ్స్ ప్రోగ్రాం అనే సంస్థకు రోడ్డు నిర్వహణ కాంట్రాక్టు పై జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రధానమైన మెయిన్ రోడ్స్ పారిశుద్ధ్య , మెయింటెనెన్స్ పనులు చెయ్యాలని కాన్ఫరెన్స్ యు రోడ్డు మైండ్స్ ప్రోగ్రాం అనే సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పిల్లర్ నెంబర్ 117, నుండి అరంఘర్ చౌరస్తా , మైలార్ దేవ్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ వరకు, దుర్గా నగర్ చౌరస్తా నుండి ఓల్డ్ కర్నూలు రోడ్డు గగన్ పాడ్ వరకు, ఈ యొక్క వస్తనే పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి కానీ రాజేంద్రనగర్ సర్కిల్ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల చేతనే అధికారులు పనులు చేయిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు బస్తీ లలో రోడ్లు ఊడ్చాలి కానీ అధికారులు మెయిన్ రోడ్డు మీద పనులు చేయించడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు సిఆర్ఎంపీ సమస్త వారిచే పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ కి ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నట్లు ఉన్నది. ఈ సి ఆర్ ఎం పి కాంట్రాక్టర్ పై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.



## డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలి: కాంగ్రెస్

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత ఉదయం): భారత దేశంలోని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్క యువత ఆచరణలు పెట్టాలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్(రాజీవ్ గాంధీ నగర్,బాలానగర్ బస్ స్టాప్,ఫిరోజ్ గూడ)లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలానగర్ దళిత సంక్షేమ సంఘానికి తన వంతుగా కిందటి ఏడాది లాగే రూ. 50,000/- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, ఏ బ్లాక్ ఎస్ సి డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముక్తర్,హేమంత్, ఎడ్ల అశోక్, ధనరాజ్ బాలానగర్ దళిత సంక్షేమ సంఘం సభ్యులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు



బుద్వేల్, ఏప్రిల్15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అధికారులకు, పోలీసులకు, ప్రజా ప్రతినిధులకు , కమిటీ సభ్యులకు జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పచ్చ నర్సింగరావు ధన్యవాదాలు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14వ తేదీన రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. అందుకోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.